నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 25 డిసెంబర్ 2025

పేజీలు - 08

నేడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లాలో పలు చర్చిలకు విద్యుత్‌కాంతులు

రాత్రంతా పలు చర్చిలలో సర్వమత ప్రార్థనలు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ. క్రిస్టియన్ మతపరమైన పండుగల కేలండర్‌కి క్రిస్మస్ కేంద్రం లాంటిది. క్రైస్తవ కేలండర్లో అడ్వెంట్ (పశ్చిమ క్రైస్తవం) లేక నేటివిటీ (తూర్పు క్రైస్తవం) ఉపవాస దినాలకి ఆయన జన్మదినానికి 30 సంవత్సరాలు తేడా ఉంది ఎవడో ఒక అబద్ధాన్ని ఇక్కడ క్రియేట్ చేశాడు ఉపవాస దినాలు తర్వాతనే క్రిస్టమస్ అనేది వస్తుందని అది తప్పు వచ్చే క్రిస్మస్, క్రిస్మస్ టైడ్ (చారిత్రకంగా పశ్చిమాన పన్నెండు రోజుల పాటు ఉండే పండుగ రోజులు. ఇవి, పన్నెండవ రోజు రాత్రికి ఇవి తారాస్థాయికి చేరుకుంటాయి.) అని పిలిచే సీజన్ ఆరంభంగా నిలుస్తుంది. ఇది ఒక అబద్ధం క్రీస్తు నిరంతరము స్తోత్రర్హుడై ఉన్నాడు అని వ్రాయబడింది దాని కొంతమంది అబద్ధ బోధకులు దీన్ని డిసెంబర్ నెలకే పరిమితం చేశారు. కాని పరిశుద్ధ గ్రంథములో సీతకాలంలో జరిగింది అని వ్రాయబడింది. కొత్త నిబంధనలోని సంప్రదాయిక క్రిస్మస్ కథనం ప్రకారం,యేసు క్రీస్తు ప్రభువు జనన విధానం, మరియ కనడానికి కనీసం సత్రంలో స్థలం లేదు, ప్రసవం అయిన తరువాత పశువుల తొట్టిలో పడుకోబెట్టారు. అప్పుడు దేవుని దూత మొదటిగా వారి కొరకు రక్షకుడు పుట్టాడని తెలియజేస్తుంది, ఆ తరువాత తూర్పు దేశ జ్ఞానులు యేసుని దర్శించి, ఆరాధించి వెళ్లారు. దేవ దూతలు ఈ విషయాన్ని పశువుల కాపరులకు చెప్పగా, వారు సమాచారం మిగిలినవారికి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో క్రిస్మస్ సెలవు రోజు. ఈ పండుగను క్రైస్తవుల్లో అత్యధికులు మతపరంగానూ, క్రైస్తవేతరులు సాంస్కృతికంగానూ జరుపుకుంటారు. పశ్చిమ దేశాల్లో సెలవుల సీజన్లో అత్యంత ముఖ్యమైన భాగం. క్రీస్తు ఏ నెలలో, ఏ తేదీన జన్మించాడన్న విషయం తెలియకపోయినా, నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్‌ను డిసెంబరు 25 నాటికి నిర్వహించడం సాగించింది. ఇదే తేదీని తర్వాత తూర్పు క్రైస్తవం కూడా స్వీకరించింది. ప్రస్తుత కాలంలో క్రైస్తవుల్లో అత్యధికులు గ్రెగోరియన్ కేలండర్లోని డిసెంబరు నెల 25వ తేదీన నిర్వహించుకుంటున్నారు. ఏదేమైనా కొన్ని తూర్పు క్రైస్తవ చర్చిలు పాత జూలియన్ కేలండర్ ప్రకారమే డిసెంబరు నెల 25 తేదీన, అంటే ప్రస్తుత గ్రెగోరియన్ కేలండర్లోని జనవరి 6 తేదీన జరుపుకుంటున్నాయి. ఈ తేదీ తర్వాతి రోజునే పశ్చిమ క్రైస్తవ చర్చిలు ఎపిఫనీ అనే పండుగ చేసుకుంటాయి. ఐతే ఇది డిసెంబరు 25 తేదీపైన ..మిగతా 2పేజీలో

జగన్‌కు తీవ్ర అస్వస్థత

నివాసానికే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి

అన్ని కార్యక్రమాలు రద్దు

పులివెందుల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడుచ ఒకపక్క జ్వరం మరోపక్క వాంతులతో, బాధపడుతూ ఇంటికే జగన్మోహన్ రెడ్డి పరిమితమయ్యారు. మంగళవారం రాత్రి నుంచి జగన్మోహన్ రెడ్డికి తీవ్ర జ్వరంతోపాటు, వాంతులు రావడంతో డాక్టర్ల పరీక్షించి డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ల సలహా మేరకు బుధవారం ఆయన పర్యటనను రద్దు చేసుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఇడుపులపాయలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, పట్టణ పరిధిలోని వైసిపి శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సి ఉంది కానీ జ్వరం రావడంతో అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకున్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే

అభివృద్ధి సాధ్యం

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : 4లో

అప్పుడే పుట్టిన ఆడ శిశువు

మృతదేహం కలకలం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం జే నారాయణపురం గ్రామంలో బుధవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో అప్పుడే పుట్టిన ఆడ శిశువు మృతదేహం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జే నారాయణపురం నుంచి జే కొత్తపల్లి వెళ్లే రహదారి పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం ఎదురుగా కంపచెట్ల మధ్య ప్లాస్టిక్ కవర్లో, ఒక తెల్లని గుడ్డలో చుట్టిన శిశువు మృతదేహాన్ని గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో రోడ్డు పక్కన పడివున్న ప్లాస్టిక్ కవర్‌ను అక్కడ తిరుగుతున్న చిన్నారులు గమనించి తెరిచి చూడగా అందులో శిశువు మృతదేహం ఉన్నట్లు తెలిసింది. మృతి చెందిన శిశువు బొడ్డుతాడుతోనే ఉండటం గమనార్హం. శిశువు వివరాలు తెలియకపోవడంతో, ఇప్పపెంట గ్రామ విఆర్ఓ చైతన్య యువరాజు తదుపరి చర్యల నిమిత్తం సీకే దిన్నె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్నసి ఐ బాలమద్దిలేటి, యస్.ఐ. శ్రీనివాసులు రెడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

గండికోటలో యువకుడు

ఆత్మహత్య

మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం లెక్కలవారిపల్లె గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి(32) ఎర్రగుంట్ల మండలం ఆర్టీపిపిలో వాళ్ళ పెద్ద అక్క వద్ద ఉంటూ టిఫిన్ సెంటర్ నడుపుతున్నాడు. మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు వెళ్తానని చెప్పి జమ్మలమడుగు మండలంలో పర్యాటక కేంద్రమైన గండికోటకు వెళ్లి అద్దె గది తీసుకొని ఫ్యాన్‌కు ఉరిసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం తలుపులు తీయక పోవడంతో హోటల్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తలుపులు పగులకొట్టి మృతోహాన్ని బయటకు తీసిన పోలీసులు. బీటెక్ చదివి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.

హిందువుల పై దాడులకు

వ్యతిరేకంగా నిరసనలు

విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్, హిందువుల ఆధ్వర్యంలో నిరసన

పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక నడివూరి రామాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ హిందువులు సంయుక్తంగా బంగ్లాదేశ్‌లో దీపు హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్ర దాస్ దీపు అనే అమాయకుడైన హిందువుని వందల మంది జిహాదీ మూకలు అతని ఇంటి పైన దాడి చేసి కొట్టి ..మిగతా 2పేజీలో

సుస్థిర పాలనలో వాజ్‌పాయి పాత్ర విశేషం

ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

వేంపల్లె, మేజర్‌న్యూస్: దేశానికి సుస్థిర పాలన అందించడంలో భారతరత్న, మాజీప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ పాత్ర విశేషమైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర కొనియాడారు. బుధవారం కళాశాల నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సుస్థిర పాలనలో వాజ్పేయి పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రీకృత విధి విధానాలు, ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, దౌత్య సంబంధాల మెరుగుదల, అవినీతి రహిత పాలనలో దేశ పరివర్తనకి దోహద పడ్డాయన్నారు. నెహ్రూ యువ కేంద్రం సూపర్వైజర్ సుబ్బయ్య మాట్లాడుతూ దేశ సుపరిపాలన అందిం చడంలో భారతరత్న పొందిన విశిష్టమైన వ్యక్తి వాజ్‌పాయిని గుర్తించు కోవాలన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వారని కొనియాడారు. అలాగే విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

వేంపల్లె, మేజర్‌న్యూస్: వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. మంగళవారం వీరిని డైరెక్టర్ అభినందించారు. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనతో యువత భాగస్వామ్యం పెంచడం, వీరి నాయకత్వ లక్షణాలను ప్రోత్సాహించడం కోసం వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీలు దేశవ్యాప్తంగా నిర్వహించారని, అందులో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొని, 10 మంది అర్హత సాధించారన్నారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 45 మంది అర్హత పొందితే, ఆర్కేవ్యాలీ నుండి 10 మంది వరకు అర్హత పొందడం విశేషమన్నారు. ఇది విధ్యార్థులకు, యూనివర్సిటీకీ ఎంతో గర్వకారణమన్నారు. భారత ప్రభుత్వం నిర్వహించే ఒక ప్రతిష్టాత్మక పోటి అని, దేశ నిర్మాణంపై వినూత్న ఆలోచనకీ ఆహ్వానిస్తుందని, విజేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు, మార్గదర్శకత్వం లభిస్తాయని డైరెక్టర్ వెలిబుచ్చారు.

లక్ష్మీదేవి మృతి విచారకరం

వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీ అవధూత కాశినాయన మండలం, నరసాపురం గ్రామ వాస్తవ్యులు,వైసిపి సీనియర్ నాయకులు బుడ్డా చంద్రశేఖర్ రెడ్డి, బుడ్డా రమేష్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మీదేవి అనారోగ్య కారణాల రీత్యా నిన్నటి రోజున స్వర్గస్తులైన విషయం అత్యంత విచారకరం. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి పార్థివ దేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమములో వైసిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.6400 కోట్లు వెంటనే విడుదల చేయాలి

మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి - పేద విద్యార్థులకు విద్య దూరం చేస్తే ఊరుకోం : ఏఐఎస్ఎఫ్.

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. శివ తేజ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చి, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతోందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానాన్ని తీసుకువచ్చి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ 77, 107, 108లను వెంటనే రద్దు చేయకపోతే ఉన్నత విద్య చదవడం సాధ్యమా అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 6,400 కోట్లు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక, ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. చదువు పూర్తయినా ఉద్యోగ అవకాశాలు లేక జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి డెలివరీ పనులు చేసుకుంటూ అనేక మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా విదేశీ పర్యటనలు చేస్తూ రాష్ట్రానికి మేలు చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక వసతులు, నాణ్యమైన ఆహారం అందడం లేదని, హాస్టల్ విద్యార్థుల కంటే జైల్లో ఉన్న ఖైదీలకే ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థికి రోజుకు కేవలం రూ.53 మాత్రమే కేటాయిస్తుండగా, ఖైదీలకు రోజుకు రూ.150కు పైగా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించలేకపోతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. శివ తేజ హెచ్చరించారు.

యుపిడివో ఆధ్వర్యంలో పీజిఆర్ఎస్ వినుతల సేకరణ

గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము గోపవరం మండలము బుధవారం ప్రజా సమస్యల పరిష్కార నివేదికకు సంబంధించి మండల పరిధిలోని అందరూ సచివాలయపు పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ సహాయకులకు టిఓటి యం. వెంకట నారాయణ, టైపిస్టు మండల ప్రజా పరిషత్, గోపవరం వారి ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడమైనది. ఈ శిక్షణా కార్యక్రమమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వారు మరియు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గోపవరం వారు హాజరయ్యారు.

నేడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

అనంగీకారం కాదు, డిసెంబరు 25 తేదీన ఏ కాలెండర్‌ని అనుసరించి నిర్ణయించాలన్న అంశంపైన తూర్పు క్రైస్తవుల్లో కొందరికి జూలియన్ కాలెండర్ మీదున్న మొగ్గు. పైపెచ్చు క్రైస్తవులు సరిగ్గా ఏ తేదీన జన్మించాడో అదే తేదీన పండుగ చేసుకోవాలన్నది క్రిస్మప్ప ధాన కారణం కాదనీ, దేవుడు మానవ రూపంలో మానవ జాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చాడన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని, అదే క్రిస్మస్ పండుగకు ప్రధాన ఉద్దేశంగా ఉండాలని సిద్ధాంతం. వివిధ దేశాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో కొన్ని క్రైస్తవ పూర్వపు పద్ధతులు, కొన్ని క్రైస్తవ పద్ధతులు, కొన్ని లౌకిక విధానాలు ఉన్నాయి. ఆధునికంగా ప్రసిద్ధి చెందిన వేడుకల్లో బహుమతులు ఇవ్వడం, క్రిస్మస్ కోసం ఎడ్వంట్ కేలెండర్ (డిసెంబరు 1 నుంచి) లెక్కించడం, ఎడ్వంట్ రెత్ పేరిట ఓ ఆకుపచ్చని ఆకులతో రింగ్ తయారుచేసి నాలుగు కానీ, ఐదు కానీ కొవ్వొత్తులు వెలిగించడం, క్రిస్మస్ సంగీతం, అందులో క్రిస్మస్క రోల్ అనే గీతాలాపన, క్రిస్టింగల్ అనే కొవ్వొత్తి వెలిగించడం, క్రీస్తు జననం ప్రదర్శనను చూడడం, సామూహిక ప్రార్థనలు, ప్రత్యేక విందు, క్రిస్మస్ చెట్టు, క్రీస్తు జననం దృశ్యాలు, వంటివాటితో కూడిన క్రిస్మస్ అలంకరణలు ప్రదర్శించడం వంటివి ఉన్నాయి. దీనికి తోడు ఒకదానికొకటి సంబంధం లేని శాంతా క్లాజ్, ఫాదర్ క్రిస్మస్, సెయింట్ నికొలస్, క్రైస్ట్ కైండ్ వంటి పాత్రలు పిల్లలకు బహుమతులు తీసుకురావడం వంటి వివిధ సంప్రదాయాలు, జానపద గాథలతో కూడి క్రిస్మస్ సంస్కృతిలో భాగంగా ఉన్నారు. బహుమతులు ఇవ్వడం, అలంకరణలు చేయడం వంటివి ఆర్థిక లావాదేవీలను పెంపొందిస్తాయి కనుక క్రిస్మస్ సెలవులు పలు దేశాల్లో వ్యాపారాలకు, అమ్మకందార్లకు కీలకమైన ఈవెంట్, ముఖ్యమైన వ్యాపార సమయంగా మారింది. క్రిస్మస్ పండుగఆర్థిక ప్రభావం గత కొన్ని శతాబ్దాలుగా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో స్థిరంగా పెరుగుతోంది. ఇది హిందు పండుగ కాదు. ఇది క్రైస్తవుల పండుగ అసలే కాదు అందరూ ఏదో ఒక రకమైన పండుగ చేసుకుంటున్నారు కనుక మనకి ఈ పండుగ అనేది ఉండాలనే ఆచారం మొదట ఆర్సీఎం వారు తీసుకొచ్చారని నా అభిప్రాయం అంతేగాని ఇది దేవుని నిర్ణయం కాదు.

హిందువుల పై దాడులకు వ్యతిరేకంగా నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

సజీవ దహనం చేశారని ఇలా ప్రస్తుతం వందల మంది హిందువులపై దాడులు జరుగుతూ ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు హింసాత్మక ఘటనలు అత్యంత బాధాకరమన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ సభ్యులు హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కడప టిడిపి అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన మంచూరు



అట్లూరు, మేజర్‌న్యూస్: కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియామకం పొందిన చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి పూల బొకే అందజేసి గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందరరేగా ఆయ న మాట్లాడుతూ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పార్టీని మరింత బలోపేతం చేసి జిల్లాను టీడీపీకి కంచుకోటగా తీర్చిదిద్దాలని అధ్యక్షుడిగా జిల్లాలో తమదైన ముద్ర వేయాలని కోరారు అనంతరం జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరా మిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం మీరు చేపట్టే కార్యక్రమాలకు తోడుగా నిలుస్తానని పార్టీ బలోపేతానికి మీ వంతు కృషి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి యువ నాయకులు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, మాచునూరు చెంచి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహిత అమృత హస్తం భవనానికి విరాళాలు

అధ్యక్షుడు రాజుకు నగదు అందజేత



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్నేహిత అమృత హస్తం సేవా సమితి నూతన భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అంద జేసినట్లు ఆ సమితి అధ్యక్షుడు రాజు వెల్లడించారు. బుధవారం స్థానిక శ్రీవివే కానంద కరెస్పాండెంట్ రామాంజ నేయరెడ్డి రూ.25 వేలు, శ్రీచైతన్య కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి రూ.10 వేలు, ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా రూ. 5 వేలు, వీణా క్లాత్ యజమాని రూ.5 వేలు, విశ్రాంత ఉపాధ్యాయుడు రూ. 5 వేలు విరాళం అందజేశారు. ఈ నగదు మొత్తాన్ని ఆ సేవా సమితి అధ్యక్షునికీ అందించారు. భవన నిర్మాణానికి దాతల విరాళం ఎనలేనిదని, వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బాలల విద్యపై కవితా పోటీల్లో కేఓఆర్‌యం కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

చింతకొమ్మదిన్నె,మేజర్‌న్యూస్: కడప జిల్లా, సి.కె.దిన్నె మండలం పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన మూడవ సంవత్సరం బీ.టెక్ (ఈసీఈ) విద్యార్థిని షేక్ హీనా ఫిరాసత్ మరో ఘనత సాధించింది. భారతదేశంలో బాలల విద్య అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యువజన సేవల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మరియు రాష్ట్ర స్థాయి కవితా పోటీల్లో ఆమె ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిద్దేశ్వర రావు మాట్లాడుతూ, షేక్ హీనా ఫిరాసత్ 2026 జనవరిలో న్యూఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కవితా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇది కళాశాలకు గర్వకారణమని ఆయన పేర్కొ న్నారు. ఈ విజయం సాధించిన షేక్ హీనా ఫిరాసత్‌ను కళాశాల కరస్పాం డెంట్ ఎస్. లిఖితా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. సిద్దేశ్వర రావు, వివిధ విభాగాధిప తులు మధు, మురళి, రమేష్, చంద్రకళ, ప్రసన్నతో పాటు అధ్యాపకులు హృదయపూర్వకంగా అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బంగ్లాదేశ్ హిందువులపై దాడులు దురదృష్టకరం

కాంగ్రెస్ రాష్ట్ర నేత డా.తులసిరెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై దాడులు జరగడం దుర దృష్టకరమని కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 18న చంద్రదాస్ దీపుని కొట్టి సజీవ దహనం చేయడం అత్యంత అ మానుషమన్నారు. హిందువుల ఛాంపియన్‌అని చెప్పుకుంటున్న మోడీ ప్రభు త్వం మౌనంగా, నిస్సహాయతతో ఉండడం శోచనీయమని, సామ దాన భేద దండోపాయాలు ప్రయోగించి, అంతర్జాతీయ సమాజం నుండి ఒత్తిడి తెప్పిం చాలన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశా రు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని టిడిపి కూటమి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జీఓ 590ని ఉపసంహరించు కోవాల న్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా ఇప్పటికీ అర్హులకు కొత్త పెన్షన్ రాలేదని, అర్హు లందరికీ సంఖ్యతో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ సిపి దళిత నేత చాట్ల విజయభాస్కర్ పై దాడి ఘటనను వై.యస్. జగన్‌కు వివరించిన మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, రెడ్యం సోదరులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండలం, తుడుమలదిన్నెలో వైయస్సార్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన తిడుమలదిన్నే హరిజనవాడకు చెందిన వైయస్సార్ సిపి దళిత నేత చాట్ల విజయభాస్కర్ పై తుడుమలదిన్నెకు చెందిన టి.డి.పి నేతలు కులం పేరుతో దుర్భాషలాడి, హత్యాయత్నం చేసిన ఘటనపై ఖాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. చాట్ల విజయ భాస్కర్ దాడి ఘటనపై పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వై.ఎస్. జగన్ దృష్టికి మైదుకూరు మాజీ శాసనసభ్యుడు, మైదుకూరు నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జ్ శెట్టిపల్లె రఘురామి రెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు తెచ్చారు. జరిగిన విషయాలను పూర్తిస్థాయిలో వివరించారు. దీనిపై జగన్ స్పందించి తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ ఘటన పై పోలీసు అధికారులతో తక్షణ మాట్లాడి బాధితుడు చాట్ల విజయభాస్కర్ కు పూర్తి న్యాయం జరిగేటట్టు చేయాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డిని జగన్ ఆదేశించారు. దీనిపై బాధితుడు చాట్ల విజయభాస్కర్ తో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఐ ఆర్ ను పూర్తిగా చదివారు. మీకు న్యాయం చేస్తానని చాట్ల విజయభాస్కర్ కు ఎంపీ భరోసా కల్పించారు.

క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కడప రూరల్, మేజర్‌న్యూస్: ప్రేమ, దయ, క్షమా గుణాలకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని ఏసుక్రీస్తు జన్మదినం అయిన క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోద రులు సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి క్రైస్తవ సోదరులకు బుధవారం క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

ఉమ్మడి జిల్లా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

లోక్సత్తా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దేవర శ్రీకృష్ణ

కడప రూరల్, మేజర్‌న్యూస్: ప్రేమ, కరుణకు ప్రతీకగా జరుపుకునే మహత్తర పండుగ క్రిస్మస్ అని ఉమ్మడి జిల్లా లోని క్రైస్తవ సోదరులు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని,ఉమ్మడి జిల్లా లోక్సత్తా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ ఆకాంక్షించారు. క్రైస్తవ సోదరులకు బుధ వారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కాశినాయన, మేజర్‌న్యూస్ : క్రిస్మస్ ప్రేమ, శాంతి మార్గాన్ని చూపే 'మహా పండుగని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. జీ.వి. చంద్రశేఖర్. పేర్కొన్నారు. మండలంలోని మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో 'సెమీ క్రిస్మస్ వేడుకలు' ఘ నంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా' క్రిస్మస్ వేడుకలు ఎందుకు జరుపుకుంటారనే సందేశాన్ని విద్యార్థులకు తెలియ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.వి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 'క్రీస్తు ప్రభువ జన్మ' ప్రేమ, శ్రమ, త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. స్నేహం ,శాంతికి ప్రతీక, శాంతా క్లాసని, ఆ శాంతా క్లాస్ వేషధారణతో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు జీ.వి. చంద్రశేఖర్ విద్యార్థులను చాక్లెట్లు మిఠాయిలు ఇచ్చి ఆనందింప చేశారు. అనంతరం' సెమీక్రిస్మస్ కేకును కట్ చేసి' విద్యార్థులకు పంచడం జరిగింది .అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కేసరి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదం డ్రులు, పాఠశాల వాలంటరీ పాల్గొనడం జరిగింది.

చెకుముకి రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో ద్వితీయ స్థానం పొందిన హర్షిత్ సాయి, రిషిత రామ్, చరణ్

కడప సిటీ మేజర్ న్యూస్ రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సులోనే శాస్త్రీయ ఆలోచనతో ప్రశ్నించే ద ృక్పథాన్ని ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ స్థాయి విజయాన్ని సాధించడం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల నిరంతర కృషికి ప్రతిబింబమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మైథిలి, అకాడమిక్ డైరెక్టర్ జితేంద్ర, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శివరాం కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఐటీ వింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైయస్సార్ జిల్లా పర్యటన సందర్భంగా నిన్న పులివెందులలోని క్యాంప్ కార్యాలయంలో బద్వేల్ నియో జకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన విషయాన్ని వారికి తెలియజేశారు. వజ్ర భాస్కర్ రెడ్డి చేపట్టిన కమిటీలా కార్యక్రమంలో భాగంగా, ఎం ఎల్ సీ డిసి గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే సుధా, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్య దర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆదేశాల మేరకు, కడప జిల్లా బద్వేల్ తాలూకాలోని 125 గ్రామ పంచాయతీలకు గాను 125 గ్రామ వార్డు పంచాయతీల్లో బ్యానర్లు ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి, జగనన్నకు శుభాకాంక్షలు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మొదటి స్థానం సాధించి, జగనన్న కి బద్వేల్ తాలూకా ప్రజలు ఎంతటి బలంగా ఉన్నారో మరోసారి స్పష్టంగా తెలియజేశామని పేర్కొన్నారు.

ప్రొద్దుటూరులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల కడప జిల్లా ప్రొద్దుటూరులో నీ నామ ఎరుకలయ్య ఆశ్రమం దగ్గర నుంచి గాంధీ రోడ్డు మీదుగా టీబి రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జున మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందూ వ్యక్తిపై అల్లరి మూకలు దాడి చేసి హత్య చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. అల్లరి ముకల దాడులతో హిందువులు బంగ్లాదేశ్లో బ్రతకడమే చాలా కష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు దస్తగిరి బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, విశ్వహిందూ పరిషత్ నాయకులు నాగ ముని రెడ్డి, కాలవ చలపతి, రమేష్, లక్ష్మీనారాయణ, జింకా మార్కండేయ, మోహన్ ,శివశక్తి పుల్లారెడ్డి, విజయ్ కుమార్, చలపతిరావు, రాగల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారైటీ విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్బీ ఈ నెల 22,23 వ తేదీలలో కడప మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన అంతర్ జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల 2వ సంవత్సరం డిప్లొమా సిఎంఈ విద్యార్థిని శశికళ లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్ లో ద్వితీయ స్థానం,100 మీటర్స్ పరుగు పందెం లో ద్వితీయ స్థానం అలాగే 3వ సంవత్సరం డిప్లొమా ఈఈఈ విద్యార్థిని గంగా ధరని షార్ట్ ఫుట్ లో తృతీయ స్థానం లో నిలిచి మెడల్స్, సర్టిఫికెట్స్ దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినులను బుధవారం చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్ ఓ డి లు, పీడీలు మహమ్మద్, భార్గవ రాముడు అభినందించారు.

బస్సులు ఆపకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న బస్సు డ్రైవర్లు

మైదుకూరు మేజర్‌న్యూస్: ప్రయాణికులు చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపాలనే నిబంధనకు తూట్లు పొడుస్తున్న కొందరు హైయర్ బస్సు డ్రైవర్లు. తక్కువ సంఖ్యలో ప్రయాణికులు తో వెళ్తున్న కూడా ఆపకుండా నిర్లక్ష్యంగా వెళుతున్న హైర్ బస్సులు. ఒకే సమయంలో వెనక ముందు వెళుతున్న బస్సులు. మంగళవారం ప్రొద్దుటూరు రోడ్ లోని పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద మహిళా ప్రయాణికులు బస్సు ఎక్కడానికి చేయి ఎత్తిన కూడా డ్రైవర్లు చూసి కూడా బస్సు ఆపకుండా రెండు బస్సులు వరుసగా వెళ్లడం విశేషం. ఆర్టీసీ అధికారులు సంబంధిత బస్సులపై చర్యలు చేపట్టి ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

యువ సంచలనం భూపేష్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: భూపేష్ కడప జిల్లా తెలుగు దేశం పార్టీ యువ సంచలనం అని ప్రొద్దుటూరు నందమూరి యువసేవాసమితి సభ్యులు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ కష్టకాలంలో జమ్మలమడుగు నియోజకవర్గం యొక్క పగ్గాలు చేపట్టి, వైసిపి అధినేత వైఎస్ జగన్ రాక్షసపాలనను ఎండగడుతూ అతి తక్కువ సమయంలోనే నియోజకవర్గంలోని ప్రజల అభిమానాన్ని చూరగొని, నాయకులను సమన్వయ పరిచి, కార్యకర్తలకు తాను అండగా వున్నాననే ధైర్యం నింపడమే కాకుండా సార్వత్రిక ఎన్నికలకు అందరినీ సమాయత్తం చేసి కూటమి పొత్తులో భాగంగా జమ్మలమడుగు శాసనసభా నియోజకవర్గాన్ని భారతీయ జనతా పార్టీకి కేటాయించినా నిరాశ చెందకుండా తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కడప పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసి ప్రత్యర్థులకు చుక్కలు చూపించడమే కాకుండా జమ్మలమడుగు నియోజకవర్గంలో కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన యువసంచలనమ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ అతి పిన్నవయసులోనే కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా, నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా సారథిగా ఎంపికైన శుభ సందర్భంగా జమ్మలమడుగులోని ఆయన కార్యాలయంలో బుధవారం ప్రొద్దుటూరు నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేసి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాషా, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఈవో రామచంద్రచార్యులపై కేసు నమోదు చేయాలి - జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రిటైర్డ్ ఈవో రామచంద్రచార్యులపై కేసు నమోదు చేయాలని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివాలయం కు సంబంధించిన నగల లెక్కింపులో మరియు డబ్బుల జమాలో అవగతవకలు జరిగాయని ఇది చాలా బాధాకరమన్నారు. తాను కూడా గతంలో ఈవో రామచంద్రాచారి పై ఎన్నోసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అతడు ఎక్కడ వేలం వేసేటప్పుడు కనీస సమాచారం అందించరని, అధికారులకు కానీ పత్రిక పరంగా గాని ఇవ్వకుండా తన సొంత అనునీడైనటువంటి జనార్దన్ రెడ్డి ద్వారా లాభ పేక్ష పొంది వారికే కేటాయించడం జరిగిందని ఆరోపించారు. ఇందుకు ఉదాహరణ ఎరుకలయ్య ఆశ్రమంలో సంబంధించి డైట్ కాలేజీ రూములను, నెల్లూరు జిల్లా భరద్వాజ ఆశ్రమంకు సంబంధించిన రూములను, అలాగే ఈ యొక్క ఆశ్రమం లోపల ఉన్నటువంటి ఇనుము తో పాటు విలువైన చెక్క సామాగ్రి నీ పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఇవ్వకుండా, శివాలయం సంబంధించిన టెంకాయల షాపును ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిన జనార్దన్ రెడ్డి అనే వ్యక్తిని మద్యస్థం చేయిస్తూ దేవాలయంతో పాటు ఆశ్రమానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని తెలియజేశారు. దీనిపై లోకాయుక్త ఫిర్యాదు చేయడం జరిగిందని, వారు ప్రస్తుత ఈవోకు నోటీసు అందించారని తెలిపారు. హిందూ దేవాలయాల్లో ఇటువంటి అవినీతి చేసి అధికారులు ఎవరైనా వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తమ జనసేన పార్టీ కూడా వీరిపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు. జరిగిన అవినీతి సొమ్ము ఎవరైతే చేశారో రికవరీ చేయాలని అలాగే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన సైనికులు నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం-జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

-అభివృద్ధికి కృషి చేస్తా-టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి

-మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువు

-చైర్మన్‌గా నాగరాజు, వైస్ చైర్మన్ గా ఎస్. జగదీశ్వర్ రెడ్డిలు బాధ్యతలు



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అవుతోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రాని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. కూటమి పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన తృతీయ హామీని అమలు చేస్తుందన్నారు. అదే సమయంలో అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తప్పక సాధిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి బాధ్యులు భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతుల ప్రయోజనాల కొరకు కృషి చేయాలని సూచించారు. తొలుత సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆర్ నాగరాజు వైస్ చైర్మన్ గా ఎస్ జగదీశ్వర్ రెడ్డి తో పాటు పలువురు డైరెక్టర్లు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. కూటమి పార్టీల శ్రేణులు ఆదినారాయణ రెడ్డికి, భూపేష్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు లో అక్రమ రేషన్ రవాణాకు సహకరిస్తున్న అధికారులు

ఇటు రేషన్ డీలర్లతో అటు రేషన్ మాఫియాతో కుమ్మక్కు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు పట్టణం, రూరల్ నియోజకవర్గ గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో లెక్కకు మించి దాగి ఉన్న పేదల బియ్యం అక్రమ రవాణా అవుతున్నా సంబంధిత శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు, పట్టణ మరియు రూరల్ గ్రామాల్లో ఉన్న రేషన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తే వేల బస్తాలు లెక్కల్లో లేని బియ్యం పట్టుబడే అవకాశాలు ఉన్నా ఎందుకో ఆ దిశగా వెళ్ళడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రేషన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించండి మహా ప్రభూ అంటూ ప్రజలు నెత్తి నోరు మొత్తుకుంటున్నా రెవిన్యూ అధికారులు పెడచెవిన పట్టడం పై ప్రజలు పెదవి విరుస్తున్నారు.అక్రమ రేషన్ రవాణాకు పాల్పడుతున్న రేషన్ దుకాణాల వివరాలు అధికారులకు తెలిసినా పట్టించుకోని వైనం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల సహకారంతో రేషన్ దందా కొనసాగుతోంది కాబట్టే తూతూ మంత్రంగా కూడా అధికారులు తనిఖీలు చేయడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అక్రమ రేషన్ రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తా అంటున్న మాటలు పత్రిక ప్రకటనలకే పరిమితం అయ్యాయి. సాక్షాత్తు తహశీల్దార్ రేషన్ సక్రమంగా సరఫరా చేయని 35 మంది డీలర్లను గుర్తించినట్టు ప్రకటన కూడా చేశారు. అయితే వారెవరో వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదో అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు శాఖలో ఓ అవినీతి తిమింగలం చక్రం తిప్పుతున్నాదని ఆరోపణలు లేకపోలేదు.

శ్రీచైతన్యలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు

- క్రిస్మస్ అలంకరణలతో పండుగ వాతావరణం

వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆ పాఠశాల ఆవరణం క్రిస్మస్ అలంకరణలతో పండుగు వాతావరణాన్ని సంతరించుకుంది. విధ్యార్థులు సాంటా క్లాజ్, ఏంజల్స్ వేషధారణలతో పాల్గొని క్రిస్మస్ క్యారోల్స్ పాడుతూ ఆట పాటలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి క్రిస్మస్ పండుగ ప్రత్యేకతను వివరించారు. ప్రేమ, శాంతి, సహనం, సేవాభావం వంటి క్రిస్మస్ విలువలను విధ్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి లు విధ్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యతను పండుగలు పెంపొందిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్‌గా సుబ్బరాయుడు యాదవ్ బాధ్యతల స్వీకరణ

కడప టౌన్, మేజర్‌న్యూస్ : విజయవాడలోని పౌర సరఫరాల సంస్థ హెడ్ ఆఫీస్ కార్యాలయంలో, పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఢిల్లీ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి, పౌర సరఫరాల సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా కడప కు చెందిన చిట్టిబోయిన సుబ్బారాయుడు యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, మా యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ కు తనకు పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను తన తమ్మునిగా భావించి, ఆదరించి,నా రాజకీయ ఎదుగుదలకు ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే కడప రెడ్డమ్మ,తెలుగుదేశం పార్టీ ఫైర్ బ్రాండ్,కడప అసెంబ్లీ ఎమ్మెల్యే, విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి నేను పదవి స్వీకరించిన సందర్భంగా మనసారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి న్యాయం చేస్తానని ప్రమాణం చేస్తూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అయ్యప్ప భక్తుడు

మైదుకూరు మేజర్‌న్యూస్: ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శ్రీ అయ్యప్ప స్వామి భక్తుడు అడ్వకేట్ కామనూరు శ్రీనివాసులు. మైదుకూరు లోని సాయినాథ్ పురం లో ఉన్న MRC భవన్ లో మండల విద్యాశాఖధికారి శ్రీమతి పద్మాలత గారు మరియు MRC శ్రీ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో %వీ=జ% లోని 20 మంది విద్యార్థుల సమక్షంలో ముందస్తూ క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమైన అతిథిగా అయ్యప్ప మాలలో ఉన్న ప్రముఖ న్యాయవాది కామనూరు శ్రీనివాసులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అందచేశారు. ముక్యంగా విద్యార్థులందరు శారీరకంగా, మానసికంగా వికలాంగులు కావడం... వీరి సమక్షంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని కామనూరు శ్రీనివాసులు అన్నారు. చిరకాలంగా ఈ %వీ=జ% భవనానినికి సొంత నిధులు ఖర్చు చేసి కాంపౌండ్ మరియు కటాంజనం ఏర్పాటు చేయడం కామనూరు శ్రీనివాసులు మంచి హృదయానికి నిదర్శనం అని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా పాస్టర్ పి.మహేష్‌కు సన్మానం

కడప టౌన్, మేజర్‌న్యూస్ : సమాజంలో ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న వ్యక్తులను గౌరవించి, సన్మానించడం శుభపరిణామమని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్. హిదాయతుల్లా పలువురు పాస్టర్లను ఘనంగా సత్కరించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కడప నగరం 48వ డివిజన్, కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి. మహేష్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హిదాయతుల్లా మాట్లాడుతూ పాస్టర్ మహేష్ గడిచిన కొన్నేళ్లుగా పేదల మధ్య చేస్తున్న సేవలు అభినందనీయమని, ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిసలైన వారిని ఆధ్యాత్మిక బోధనల ద్వారా ప్రజలను సన్మార్గంలో నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేవలం ప్రార్థనలకే పరిమితం కాకుండా, పేద ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ ఆయన చేస్తున్న సామాజిక సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. సన్మాన గ్రహీత పాస్టర్ పి. మహేష్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని సకాలంలో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి మరియు సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని రాజుల కొరకు అధికారుల కొరకు ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారులు డేవిడ్, ఖాజా విశ్వాసులు పి.రవితేజ, కీర్తన, రోజా, శాంతిరాజు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : డాక్టర్ ఎస్ వి వి ప్రసాద్ 18 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్ష చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అక్కడ వున్న 60 మంది అయ్యప్ప స్వాములకు భోజనం ఏర్పాటుచేసి వారికి స్వయంగా వడ్డించారు. ఆయప్ప స్వామి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని, అలాగే పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండి వెంకట సుబ్బయ్య, మద్దులేటి, ధర్మేంద్ర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తా

జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా కానాల

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కానాల మల్లికార్జునరెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు పార్టీ కార్యాలయం నుంచి వచ్చాయి బ్రహ్మంగారిమఠం మండలంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో ఈ పదవి వరించిందని తెదేపాశ్రేణులు పేర్కొంటున్నాయి. అందరితో కలుపుగోలు కావడం కార్యకర్తలు చేరదీయడం కొందరు కార్యకర్తలను ఆర్థికంగా సహాయపడుతుండడంతో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సత్సంబంధాలు కలిగి ఉండడంతో జిల్లా ఉపాధ్యక్షుడు పదవి దక్కింది. పార్టీ అప్పగించిన పనిని చిత్తశుద్ధితో చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనకు పదవి రావడానికి కారణమైన జిల్లా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. బుధవారం పులివెందులలోని స్నేహిత అమృత హస్తం సేవా సమితికీ రూ. 10 వేలు నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా సేవే లక్ష్యంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు విశేష కృషి చేస్తున్నారని, రక్తదాన శిబిరం, నేత్రదాన శిబిరాన్ని నిర్వహిస్తూ.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కొనియాడారు. అలాగే ఆ సేవా సమితి కొత్త భవన నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా దీనబంధు ఆశ్రమానికి సంబంధించి నిర్వాహకుడు జనార్దనరెడ్డికీ రూ. 10 వేలు నగదు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడం మానవ ధర్మం అని అన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించినప్పుడే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు.

సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

వేంపల్లె మేజర్‌న్యూస్ : సిపిఐ జాతీయస్థాయి శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మందితో వచ్చే జనవరి మాసం 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలాగే ఈనెల 26న సిపిఐ ఆవిరావీ దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని జడ్పీ బాలుర పాఠశాల ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ బహిరంగ సభలో వివిధ అంశాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళికల బద్ధ నిర?యాలతో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకుడు బత్తల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంటోనీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటినీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో అంబరాన్ని తాకే సంబరాలతో సెమీ క్రిస్మస్ వేడుకలు, పాఠశాల చైర్మన్ చిత్తా బాల్రెడ్డి ,జయమ్మ ల ఆధ్వర్యంలో, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదట క్రీస్తు జయంతి సందర్భంగా వారు కేకు కట్ చేసి అందరికీ పంచి, శాంతి, ప్రేమ, సమాజం ,గురించి తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రభావతి మాట్లాడుతూ మానవుల రక్షణార్థమై, వచ్చిన బాల యేసు పట్ల మనం గౌరవ, మర్యాద, తగ్గింపు స్వభావములతో నేటి సమాజంలో ముందుకు పోవాలని అదే ప్రభువు మనకు తెలియజేసిన శాంతి ప్రేమ మార్గమని ఆమె అన్నారు. ఈ శాంతి ప్రేమ మార్గంలో జీవించిన వారికి ఎల్లవేళలా ప్రశాంతత ,నెమ్మది ,కుటుంబాలలో ఉంటుందని వారు తెలిపారు. అనంతరం వచ్చిన తల్లిదండ్రులకు ఉపాధ్యయని, ఉపాధ్యాయులకు , మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

కలసపాడు పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్

కలసపాడు మేజర్‌న్యూస్ : మండలంలోని కలసపాడు పోలీస్ స్టేషన్లు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు అనంతరం శక్తి యాప్ వలన ఉపయోగాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాలు పడితే ఉపేక్షించేది లేదన్నారు మహిళల భద్రత గురించి మహిళా వాలంటీర్లకు గ్రామాల్లో తెలియపరచాలని 112 గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు కలసపాడు పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత తక్కువ ఉన్నందున ఉన్నతాధికారులకు తెలియపరచి కొత్త సిబ్బందిని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు మండలంలో సీసీ కెమెరాలు దాతల సహాయంతో ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావుకలసపాడు ఎస్సై సుభాన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షుని కలిసిన నాయకులు

ముద్దనూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డిని, ముద్దనూరు మండలం ప్రముఖ నాయకుడు కుడుముల శశిధర్ రెడ్డి, ముద్దనూరు పట్టణ నాయకుడు రంగారెడ్డి లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భూపేష్ సుబ్బరామిరెడ్డిని టిడిపి జిల్లా అధ్యక్షునిగా నియామకం అనంతరం హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు.

కమిషనర్ తీరు ఆక్షేపణీయం ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కమిషనర్ తీరు ఆక్షేపణీయమని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రాత్రి తనకు కమిషనర్ రవిచంద్రారెడ్డి డిసెంబర్ నెల కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన రఫ్ అజెండా తయారైందని సమాచారం తెలపగా, తాను బుధవారం కార్యాలయంలో చర్చిద్దామని తెలిపానన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, సాయంత్రం 4 గంటల నుండి 5:30 వరకు తాను వేచి వున్నానని, విషయాన్ని మున్సిపల్ సిబ్బంది ద్వారా కమిషనర్ కు తెలిపి రఫ్ అజెండాపై చర్చ జరిపేందుకు కమిషనర్ ను తన ఛాంబర్ కు రావాలని తెలిసినా ఆయన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాము అజెండా లోని అన్ని అంశాలు ఆమోదం తెలిపితే అవి చెల్లవని కమిషనర్ పేర్కొన్నారని తెలిసిందని, వైసిపికి కోరమ్ వుందని కమిషనర్ రవిచంద్రారెడ్డి గుర్తించాలని స్పష్టం చేశారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి టిడిపి వారికి అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు. కేవలం తాను బిసి మహిళా ఛైర్ పర్సన్ అనే కారణంతో కమిషనర్ తనకు గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు.

మానవాళి మనుగడ కోసం క్రీస్తు ఏసు లోకానికి వచ్చెను

కడప టౌన్, మేజర్‌న్యూస్: నగరంలోని మాసాపేట దైవ సేవకులు దాసరి సుధాకర్ ఏలీం ప్రార్థన మందిరంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.వాక్య సందేశం గోర్ల ప్రసన్నకుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు స్కిట్లా, డాన్సింగ్, అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్ర మానికి కడప నగరంలో ఉన్న దైవ సేవకులు హాజరయ్యారు. సభా అధ్యక్షత ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు. రెవ డా మల్లెం విజయభాస్కర్ జరిపించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ అందించారు. ఈ కార్యక్రమంలో కడప నగరంలోని దైవ సేవకులు బిషప్ లు కే. శామ్యూల్ బాబు , దేవన్న, డానియల్ క ృష? దాసు, పాస్టర్లు బి.జాన్, శేషం ప్రసాద్ రావు, మహేష్ దేవ ప్రసాద్, మల్లెం విజయ శేఖర్, యూదా రాజు, రాజన్న, రవి తేజ , వర ప్రసాదు, అబ్రహాము, జాన్సన్, ఫిలిప్, రవి,ఇమ్మానుయేల్, కుమార్, మరియు సంఘ సభ్యులు సిస్టర్ సారిక, శ్రావణి, తనుశ్రీ, రిబ్కా, రోజా, కుమారి, శరత్, శరన్, సందేశ్, చిన్న పిల్లలు మహిళలు తదితరులు హాజరయ్యారు.వచ్చిన వారందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.

మంగళగిరిలో టీడీపీ క్రమశిక్షణ శిక్షణ తరగతులు

పాల్గొన్న - వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి

వల్లూరు మేజర్‌న్యూస్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అధిష్టానం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రమశిక్షణ శిక్షణ తరగతులు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పాల్గొనగా, ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి చల్లా సునీల్ రెడ్డి కూడా హాజరయ్యారు, ఈ శిక్షణ తరగతుల్లో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, పార్టీ విధానాలు, ప్రజల్లో పార్టీ చేసిన మంచి పనులను వివరించే విధానం, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో కార్యకర్తల పాత్ర, పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా ప్రజల్లో ఎలా మెలగాలి అనే అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారని లేబాక నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, గ్రామ, మండల స్థాయిల్లో ప్రజలకు న్యాయం జరిగేలా చూడటం, ప్రతి కార్యకర్త ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందేలా పర్యవేక్షణ చేయాలని ఈ శిక్షణలో స్పష్టంగా తెలియజేశారన్నారు, అలాగే ఈ కార్యక్రమంలో యోగ శిక్షణ కూడా నిర్వహించారని చెప్పారు, అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ప్రణాళికాబద్ధంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధిష్టానం ప్రతినిధులతో పాటు సంబంధిత ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు, శిక్షణ తరగతులు ముగిసిన అనంతరం లేబాక నాగేశ్వర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, కార్యకర్తల క్రమశిక్షణే పార్టీ బలమన్నారు, ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంచేలా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణచైతన్య రెడ్డిల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త పనిచేస్తారన్నారు.

ఎస్వీడిసి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యాంప్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీకృష్ణ గీతాకృష్ణ గీతశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మూడవ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో భాగంగా ఉదయం గ్రామంలో ఉన్న ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ పతకాల పైన మరియు వాటి విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి గంగమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. గుడి ప్రాంగణంలో ఉన్న పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మౌనయ్యాఆచారి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

వైయస్ విజయమ్మ మరియు వైఎస్ భారతమ్మలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ సలహాదారులు

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పులివెందలలో వైయస్ విజయమ్మ మరియు వైయస్ భారతమ్మ లను మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి శ్రీమతి సురేఖ సోదరి దేశాయి శారదమ్మ (మాజీ జెడ్పిటిసి)లు కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతు వైయస్ రాజారెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటి నుండి ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలకు వైయస్ ఫ్యామిలీని మాతల్లి కష్ణమ్మ మరియు మా కుటుంబ సభ్యులు ఆనవాయితీగా కలుస్తుంటామని తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి

కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నల్లింగాయపల్లి మరియు తురకపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. క్షేత్రస్థాయిలో శనగ వేరుసెనగ మరియు నువ్వు పంటలను మండల వ్యవసాయ అధికారి పరిశీలించి సస్యరక్షణ చర్యలను తెలిపినారు. నూతన అధిక దిగుబడి నిచ్చే మేలు జాతి విత్తనాలను ఎంపిక చేసుకోవాలని భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని తెలియజేశారు. నూనె గింజ పంటలైన వేరుసెనగ నూగు పంటలలో జిప్సం తప్పకుండా వాడినట్లయితే గింజ నాణ్యత పరిమాణము పెరుగుతుందని తెలియజేశారు. జిప్సం కావలసిన రైతులు వారి రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. రవి ఈపంట నమోదు ప్రతి రైతు తప్పనిసరిగా చేసుకోవాలని రైతులందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు అభిశ మరియు రైతులు పాల్గొన్నారు.

APPSC, TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

కరెంట్ అఫైర్స్

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సవాలు చేసి మరి 34 ఏళ్ళ భారత సంతతి యువకుడు న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. అతనెవరు?
  జోహ్రాన్ మద్దూనీ (ఈ పదవికి ఎన్నికైన తొలి దక్షిణాసియా వాసిగా రికార్డు)
- బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఉన్న గోగబీల్ సరస్సును రామ్‌సర్ సైట్‌గా ప్రకటించారు. దీంతో వీటి సంఖ్య భారత్‌లో 94కి చేరింది. ప్రపంచంలో 3వ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో ఉన్న దేశాలు ఏవి?
  యుకె, మెక్సికో (ఆసియాలో అత్యధిక రామ్‌సర్ సైట్లు కలిగిన దేశం భారత్)
- గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద రాజ్యాల మ్యూజియంను (నిర్మాణాన్ని) పిఎమ్ నరేంద్రమోడీ ప్రారంభించారు. రూ. 367 కోట్లతో వేర్వేరు ఇతివృత్తాలతో దీన్ని చేపడుతున్నారు. దీనికి ఏమని పేరు పెట్టారు?
  మ్యూజియం ఆఫ్ రాయల్ కింగ్డమ్ (దీనిలో సంస్థానాల వైభవం, వారు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఉంటాయి.)
- వ్యవసాయ మరియు ప్రాసెస్ ఫుడ్ ప్రాజెక్టు ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా భారతదేశం ఏ దేశానికి 12 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్‌ను ఎగుమతి చేసింది? కొస్టారికా
- కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో తొలి ఐదు స్థానాల్లో నిలిచిన నగరాలు ఏవి?
  పూణే, ముంబాయి, నాసిక్, అహ్మదాబాద్, భోపాల్
- భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తున్న ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ని 2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ & సెక్యూరిటీ అవార్డుతో సత్కరించినది ఎవరు?
  బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఏఐ వరల్డ్ సొసైటీ సంయుక్తంగా ప్రధానం చేసాయి.
- ఇటీవల (నవంబరు 02, 2025), ఇస్రో చేపట్టిన / ప్రయోగించిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయింది. ఉపగ్రహాల్లో సిఎమ్‌యస్3-03 అత్యంత బరువైన ఉపగ్రహంగా (4,410 కేజీలు) రికార్డు కెక్కింది. అయితే దీన్ని ఏ వాహక నౌక ద్వారా ప్రయోగించారు?
  ఎల్‌విఎమ్3-ఎమ్5 (బహుబలి రాకెట్)
- రానున్న తరాన్ని పొగాకు దూరంగా ఉంచడానికి 2007 జనవరి 01 తర్వాత జన్మించిన వాళ్ళకు ఈ పదార్థాలను అమ్మడాన్ని నిషేదించిన దేశం ఏది?
  మాల్దీవులు
- 23 ఏళ్ళ వయసుకే బిలియనీర్‌గా ఎదిగి మెటా అధిపతి మార్క్ జుకర్ బర్గ్ 2008లో సాధించిన రికార్డును ఇటీవల భారతీయ టెకీ యువకులు బ్రేక్ చేసారు. ఆ యువకులు ఎవరు?
  బ్రెండన్ ఫూడీ, ఆదర్శ్ హిరేమత్, సూర్యమిథా (22 ఏళ్ళకే బిలియనీర్లుగా ఎదిగారు). రిక్రూట్‌మెంట్ స్టార్టప్ మెర్కర్ వ్యవస్థాపకులు.
- ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 రిపోర్ట్‌లో మనదేశంలోని టాప్ 10 మురికి నగరాల పేర్లు విడుదల చేసారు. అయితే ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన నగరం ఏది?
  మధురై (4000 పట్టణాల్లో ఈ సర్వే జరిగింది)
- కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌కి (తెలంగాణ) ప్రథమ బహుమతి లభించింది. ఇది ఎక్కడ ఎప్పుడు జరిగింది?
  ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో అక్టోబరు 29 నుండి నవంబరు 02 వరకు జరిగిన రాష్ట్రీయ కృషి ప్రగతి ఉద్యాన్ ప్రదర్శనలో.
- ఇటీవల కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ విడుదల చేసిన కామిక్ పుస్తకం చోటాబీమ్ టెర్ బడా బంద్ లక్ష్యం ఏమిటి?
  పిల్లలు & సాధారణ ప్రజలలో జలవిద్యుత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడం.
- ఇటీవల వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన మొదటి దక్షిణాసియా అమెరికన్ మహిళ ఎవరు?
  గజలా హష్మీ (61 సం.లు)
- జయ జయహే తెలంగాణ జనని జయకేతనం గీతం ఫిబ్రవరి 04న తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించబడినది. ఈ గీత రచయిత ఇటీవల మరణించారు. ఆయన పేరేమిటి? ఆయన పొందిన అవార్డులేవి?
  అందెశ్రీ, అసలు పేరు అందె ఎల్లయ్య. 1961లో రెబర్తి గ్రామంలో జన్మించారు. 2024లో ధాశరథి క్రిష్ణమాచార్య సాహిత్య పురస్కారం 2006లో ఉత్తమ గేయ రచయితగా నంది అవార్డు, 2014 ఫిబ్రవరి 01న అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ 'ప్రపంచ కవి' బిరుదుతో సత్కరించింది.
- పిల్లల మానసిక ఆరోగ్యం, అలాగే భద్రత కోసం 15 సం.ల తక్కువ వయస్సు ఉన్నవారు సోషల్ మీడియా వాడటం పై నిషేధాన్ని ప్రకటించిన దేశం ఏది?
  డెన్మార్క్
- ఇటీవల ఏ రాష్ట్ర మంత్రివర్గం బహుభార్యత్వం నిషేధించే బిల్లుకు ఆమోదం తెల్పింది?
  అస్సోం
- సవరించబడిన భారత్ నెట్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రం ఏది?
  పంజాబ్ (దీని ఉద్దేశ్యం గ్రామ పంచాయితీలు, ఇళ్ళు వ్యవస్థలను ఈ-గవర్నెన్స్, ఈ-హెల్త్ వంటి విభాగాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించబడినది)
- భారత్-శ్రీలంక మధ్య మిత్ర శక్తి సైనిక విన్యాసం నవంబరు 10 నుండి 23 వరకు కొనసాగుతుంది. అయితే దీన్ని ఎక్కడ నిర్వహిస్తున్నారు? దీనిలో భారత్ తరుపున ఎవరు పాల్గొంటున్నారు?
  కర్ణాటక బెలగావిలోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్ వద్ద భారత్ తరుపున రాజ్‌పుత్ రెజిమెంట్ సైనికులు.
- అమెరికా చరిత్రలో అత్యధికకాలం (43రోజులు) కొనసాగిన ఆర్థిక షట్‌డౌన్ ముగిసింది. అయితే ఈ షట్‌డౌన్ కారణం ఏమిటి? (దేశ ప్రజలకు సబ్సిడీపై చవకైన వైద్య సేవలు అందించే విషయంలో అమెరికా పార్లమెంటులో డెమోక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్య కొనసాగిన ప్రతిష్టంభన)
- కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగం కింద తొలిస్థానం దక్కించుకున్న రాష్ట్రం ఏది?
  తెలంగాణ (ఈ కార్యక్రమం కింద తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తి చేసింది. రెండు, 3 స్థానాల్లో ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లు నిలిచాయి)
- ఏ రాష్ట్ర విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఉత్తమమైన ప్రకృతిసిద్ధమైన గాలి శుద్ధీకరంగా సాల్ చెట్టును గుర్తించారు?
  హిమాచల్ ప్రదేశ్. సాల్‌చెట్టును అటవీ సంరక్షకుడుగా పిలుస్తారు.
- ఐక్యరాజ్యసమితి పర్యాటక రంగంకు తొలి మహిళా నాయకులుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
  షేఖా నజర్ అల్ నోవైస్
- ఇక్షాక్ అనేది ఒక హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. 2025 నవంబరు 06న కొచ్చిన్ నౌకా స్థావరంలో దీన్ని ప్రారంభించారు. అయితే దీన్ని నిర్మించినది ఎవరు?
  కోల్‌కత్తాలోని గార్డెన్ రిచ్‌షిప్ బిల్డర్స్ ఇంజినీర్ లిమిటెడ్
- ఇటీవల ప్రపంచ ఆక్వా కల్చర్ సదస్సు-2025 ఎక్కడ జరిగింది?
  హైదరాబాద్ (తెలంగాణ)
- ఇటీవల ప్రధాని మోదీ భూటాన్ దేశంలో 1020 ఎమ్‌డబ్ల్యు సామర్థ్యంతో చేపట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. దాని పేరేంటి?

పునత్సంగచ్చు-2 జలవిద్యుత్ ప్రాజెక్టు

- పట్టణ రవాణా మరియు పర్యాటకాన్ని మెరుగు పరచడం లక్ష్యంగా ఇటీవల భారతదేశం మొట్ట మొదటి నదీతీర టెర్మినల్ ఏ రాష్ట్రంలో ప్రారంభించబడింది? అస్సోం
- ప్రతి సం. నవంబరు 10న శాంతి అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానపు రోజుగా నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం థీమ్ ఏమిటి?
  విశ్వాసం-పరివర్తన-రేపటి రోజు
- పారిస్ కేంద్రంగా పనిచేసే యునెస్కో డైరెక్టర్ జనరల్‌గా ఇటీవల ఎవరు ఎన్నికైనారు? ఖలీద్ ఎల్-ఎనాని (ఈజిప్ట్)
- తెలుగుభాషా సాహిత్య, సంస్కృతికి విశిష్ట సేవ చేసిన వ్యక్తికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ విశిష్ట పురస్కారాన్ని ప్రకటించింది. అతనెవరు?
  డాక్టర్ రంగాచార్య
- ప్రసిద్ధ ట్రావెల్ వేదిక బుకింగ్.కామ్ ప్రకారం 2026 సంవత్సరానికి తప్పకుండా సందర్శించాల్సిన టాప్-10 ట్రెండింగ్ డెస్టినేషన్లలో ఒకటిగా నిలిచిన భారతీయ నగరం ఏది? కొచ్చిన్
- హురున్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ప్రపంచంలో ఎక్కువమంది బిలియనీర్లు ఉన్న నగరాలు 2025లో తొలిస్థానంలో ఉన్న నగరం ఏది?
  119మంది బిలియనీర్లతో మొదటి స్థానంలో ఉన్న నగరం న్యూయార్క్, 2వ స్థానం లండన్-97 మంది 3వ స్థానం ముంబాయి-92 మంది
- 2025 బుకర్ ప్రైజ్ విజేతలుగా డేవిడ్ సలాయ్‌కా భాను ముష్తాక్ నిలిచారు. అయితే వీరి రచనలు ఏవి?
  డేవిడ్ సలాయ్ రచన ఫ్లెష్
  బ్రిటన్ - హంగారి రచయిత
  భాను ముష్తాన్ (కన్నడ రచయిత్రి) - హార్ట్‌ల్యాంప్
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆరు రోజుల పాటు (నవంబరు 8 నుండి 13 వరకు) అంగోలా, బోట్స్‌వానా దేశాల పర్యటనకు వెళ్ళారు. అయితే భారత రాష్ట్రపతి బోట్స్‌వానాలో పర్యటించడం ఇది ఎన్నవసారి? మొదటిసారి.
  (బోట్స్‌వానా అధ్యక్షుడు-డ్యుమా గిడియాన్ బోకో, అంగోలా అధ్యక్షుడు-జోవో మాన్యుయెల్)
- ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో సామ్రాట్ రాణా (భారత్) ఏ పతకాన్ని గెల్చుకున్నారు?
  స్వర్ణపతకం
- భారతదేశపు మొట్టమొదటి పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ రాకెట్ వాయుపుత్రను ప్రయోగించిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఏది? స్పేస్ కిడ్స్ ఇండియా
- ప్రతి సం.రం నవంబరు 12న పబ్లిక్ సర్వీస్ బ్రాడ్ కాస్టింగ్ రోజుగా నిర్వహిస్తారు. దీనికి కారణం ఏమిటి? న్యూఢిల్లీలోని బ్రాడ్ కాస్టింగ్ కార్యాలయాన్ని 1947 నవంబరు 12న మహాత్మాగాంధీ తొలి, చివరి సందర్శనను పురస్కరించుకొని
- భారతదేశానికి చెందిన ఏ సహకార సంస్థలను అత్యుత్తమ సహకార సంస్థలుగా బెల్జియంలోని బ్రసెల్స్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ సహకార కూటమి వెల్లడించింది?
  అమూల్ & ఇఫ్కో
- ఎ సిక్స్ ఆఫ్ హ్యూమానిటీ - ఇండిపెండెంట్ ఇండియన్ డెవలప్‌మెంట్ ఒడిస్సీ పుస్తక రచయిత ఎవరు?
  దివేష్ కపూర్ & అరవింద్ సుబ్రహ్మణియన్
- కాప్-30 సమావేశం బ్రెజిల్‌లోని బెలెంలో జరిగింది. ఈ సమావేశం ఏ తేదీలలో జరిగింది?
  నవంబరు 10-21
- ఒడిశాకు చెందిన ప్రముఖ సైకత శిల్పి పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ ఎక్కడ నిర్వహించిన ప్రఖ్యాత బలియాత్ర-2025లో భాగంగా రూపొందించిన 50 అడుగుల సైకత నావతో వరల్డ్ రికార్డు ఆఫ్ ఇండియాలో చోటు సంపాదించారు?
  కటక్‌లో నిర్వహించిన
- 2025లో జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌ని గెల్చిన మొదటి బాలికగా మరియు అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది ఎవరు?
  అర్ధిగుప్తా
- గిరిజన కేంద్రీకృత జీనోమ్ సీక్వెన్సింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన తొలి రాష్ట్రం ఏది? మహారాష్ట్ర
- పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన 47 దేశాల విదేశాంగ మంత్రులు రెండు రోజుల పాటు కీలక సమావేశాలు నిర్వహించారు. వీటికి భారత్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం. ఈ సమావేశాలు ఏ దేశంలో జరిగాయి? కెనడా
- కేంద్ర జలశక్తి ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు-2024లో తెలంగాణ జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఎన్నో స్థానంలో నిలిచింది?
  మొదటి స్థానం
- అమెరికా (బహియో)లో జరిగిన డెటన్ లిటరరీ పీస్ ప్రైజ్ 2025 కార్యక్రమంలో అద్భుతమైన సాహిత్య కృషికి గాను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఎవరు గెల్చుకున్నారు?
  సల్మాన్ రష్దీ

కె. ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

సౌత్ జోన్ ఫెస్టివల్‌లో 5వ స్థానం

విద్యార్థులను డైరెక్టర్ అభినందన



వేంపల్లె, మేజర్‌న్యూస్: సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్స్‌లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు 5వ స్థానాన్ని దక్కించుకున్నారు. చెన్నై యందు హిందూస్థాన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్ లో దాదాపు 35 యూనివర్సిటిలు పాల్గొన్నాయి. దీంట్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఇండియన్ గ్రూప్ సాంగ్ 5వ స్థానం కైవసం చేసుకున్నారు. వీరి పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సొంతం చేసుకుని యూనివర్సిటీకీ పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ హెచ్ఓడి మోహిద్దీన్ ఖాన్, అధ్యాపకులు నాగేష్, లక్ష్మి పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలోని పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు, ప్రజలకు కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ కరుణకు ప్రతీకగా జరుపుకునే మహత్తర పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటి విలువలు మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ, ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎంఈఓ నాగేశ్వర్ నాయక్

ముద్దనూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యను అభ్యసించే కాలంలో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ముద్దనూరు పట్టణంలోని శ్రీ వివేకవర్ధని జూనియర్ కళాశాలలో, శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మెగా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో బహుమతులను ప్రధానం చేసేందుకు ఆయన ముఖ్య అతిథిగా ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించే కాలంలో బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం శ్రీ వివేకవర్ధిని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21న ఇక్కడ నిర్వహించిన మెగా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ, త్రితియ స్థానాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ పరీక్షల్లో మొదటి బహుమతిని శ్రీ సువిధ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థి పాలగిరి సంజయ్ తారక్ ఆచారి సాధించారని, ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కడవకల్లు రవి చరణ్ సాధించారని, త్రితీయ బహుమతిని మహర్షి ఉన్నత పాఠశాల విద్యార్థి బడుగు వెంకట తేజస్ సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు వీరికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల లెక్చరర్లు, రాజబాబు, మాబు తదితరులు పాల్గొని విద్యార్థులకు సలహాలు సూచనలను అందివ్వడం జరిగిందని వివరించారు.

బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కడప,కర్నూల్ జాతీయ రహదారిలోని కొత్త నెల్లూరు సమీపంలో ఉన్న బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. కార్యక్రమం ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులతో కలిసి దీపప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, తమ విద్యాసంస్థల్లో మత, కుల భేదాలకు అతీతంగా అన్ని పండుగలను నిర్వహిస్తూ, ప్రతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మనకు ప్రేమ, శాంతి, సేవాభావం, పంచుకునే మనసు అనే విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ కేరోల్స్, నృత్యాలు, యేసు క్రీస్తు జీవితం ఆధారంగా రూపొందించిన స్కిట్స్, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా కార్యక్రమానికి వచ్చిన సాంటా క్లాజ్ చిన్నారులకు చాక్లెట్లు, బహుమతులు పంపిణీ చేసి వారిని ఉల్లాసపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సభ్యత, ఐక్యత, మానవతా భావం, సహానుభూతి వంటి విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కేక్ కటింగ్ అనంతరం విద్యార్థులకు కేకులు, చాక్లెట్లు పంపిణీ చేయడంతో సెమీ క్రిస్మస్ వేడుకలు హర్షోల్లాసాల మధ్య ముగిశాయి.

వరి పంట మద్దతు ధరతో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

వ్యవసాయ అధికారి అమర్నాధరెడ్డి

దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంటను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయుటకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది క్వింటా మద్దతు ధర రూ.2389 రూపాయలతో కొనుగోలు చేస్తారని మండల వ్యవసాయ అధికారి అమరనాధరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ తేమ శాతం 17% ఉండి రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం దగ్గరకెళ్ళి తేమశాతం పరీక్షించుకొని డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో వరి పంట ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తారు. ఎం.ఎర్రబెల్లి దువ్వూరు గ్రామాల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశాము. ఈరోజు చిన్న సింగినపల్లిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలైన మినుము జొన్న మొక్కజొన్న వేరుశనగ నువ్వులు శనగ మరియు ఇతర పంటలను పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. వేరుశనగ పంటకు జిప్సం వాడాల్సిందిగా ఎకరాకు 200 కేజీలు 35 రోజుల నుంచి 50 రోజులు పంట కాలము లో వేసుకోవాల్సిందిగా సబ్సిడీ పైన 50 కేజీల బస్తా రూ.180లు మాత్రమే చెల్లించి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నదని రైతులో దీన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు నరసింహ మరియు రైతులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో దొంగతనం

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండలం కె.సుంకేసుల గ్రామంలో బుధవారం పగటిపూట దొంగలు రెచ్చిపోయారు. బాధితుల కథనం మేరకు సుంకేసుల గ్రామానికి చెందిన మేకల వెంకటరామిరెడ్డి తన భార్యతో కలిసి ఉదయం ఆరు గంటలకు కూలి పనుల నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి, సాయంత్రం మూడు గంటల యాభై నిమిషాలకు ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చి చూడగా ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి ఉండటంతో, లోపలికి వెళ్లి చూడగా ఇల్లంతా చిందరవందరగా మారి ఉంది. దుండగులు ఇంట్లోని నల్లపూసల దండ రెండు పొరల బంగారు చైన్ కమ్మలు ఒక జత నగదు రూ.50,000 ను ఎత్తుకెళ్లినట్లుబాధితుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పగటిపూటే ఇలా దొంగతనం జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాజీ మంత్రి వీరారెడ్డి 25వ వర్ధంతికి తరలిరండి

రితిష్ రెడ్డి యువసేన

కలసపాడు, మేజర్‌న్యూస్: రితిష్ రెడ్డి యువసేన నాయకులు జి. వినోకుమార్ రెడ్డీ కలసపాడులో మాట్లాడుతున్న నేడు 25న జరిగే మాజీ మంత్రి బికవేముల వీరారెడ్డి 25 వర్గంతికి పార్టీలకతీతంగా ప్రజలు తరలిరావాలని కలసపాడులో వారు మాట్లాడుతు బద్వేల్ నియోజకవర్గానికి వీరారెడ్డి చేసిన సేవలు ప్రజలుఎప్పటికి మరచిపోరన్నారు. ప్రతి కార్యకర్త వీరారెడ్డి వర్ధంతికి తరలి రావాలని రీతిస్ రెడ్డి యువసే నాయకులు జి వినోద్ కుమార్ రిడ్డీ తెలిపారు ఈ కార్యక్రమంలో రీతిస్ రెడ్డి యువసేన నాయకులు జి వినోద్ కుమార్ రెడ్డి పి రాయుడు మనోజ్ కుమార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

చట్టాలు, హక్కులపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి

కడప, డిసెంబర్ 24 : వినియోగదారులు వారి చట్టాలపై అవగాహన పెంచుకొని అమ్మకాలలో జరుగుతున్న మోసాలను అరికట్టాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కడప నగరంలోని గాంధీనగర్ నగర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 జిల్లాస్థాయి వేడుకల్లో భాగంగా.. జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో.. 'డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం' అనే అంశంపై.. నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం 'వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు డిజిటల్ సౌలభ్యం' అనే అంశంపై.. జిల్లాలోని పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత, పాఠశాల ఉపాధ్యాయులు, ఔషధ నియంత్రణ శాఖ, ఎపి వినియోగదారుల ఫోరం జిల్లా సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల డీలర్లు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.